మొదటి రోజు 25,351 దరఖాస్తులు

జనవరి 6 వరకూ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాం
దరఖాస్తుదారులు ఆందోళ న చెందాల్సిన అవసరం లేదు
ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలు జత చేస్తే చాలు
విలేకరుల సమావేశంలో ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, డిసెంబర్ 28: తెలంగాణ రాష్ట్ర ప్రభుతం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారెంటీల కోసం జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు 25,351 దరఖాస్తులు అందాయని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం జనవరి 6 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తామని, ఈ విషయంలో ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గ్రామసభ ప్రారంభంపై ఖమ్మంలోని ఐడీవోసీలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దరఖాస్తుదారులు తమ అప్లికేషన్‌కు ప్రస్తుతం వారి వద్ద ఉన్న ఆధార్ కార్డు, రేషన్‌కార్డుల జిరాక్స్ కాపీల తోపాటు ఒక ఫొటో జత చేస్తే సరిపోతుందని అన్నారు. రేషన్ కార్డు లేనివారు గతంలో ఉన్న పాత రేషన్ కార్డులో కుటుంబ సభ్యులుగా ఉంటే దాని నెంబర్‌తో దరఖాస్తు చేయాలని సూచించారు. ఆధార్ కార్డులో తెలంగాణ అని ఉండాలంటూ, కుల ఆదాయ ధ్రువపత్రాలు కావాలంటూ బయట జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. అలాంటివేమీ అక్కరలేదని స్పష్టం చేశారు. దరఖాస్తులు నింపే సమయంలో సందేహాలుంటే సభా ప్రాంగాణాల్లోని హెల్ప్ డెస్కులను సంప్రదించాలని సూచించారు. అనివార్య కారణాల వల్ల గ్రామ సభ జరిగిన సమయంలో దరఖాస్తుదారులు తమ అప్లికేషన్‌ను అందించలేకపోతే కంగారు పడాల్సిన పనేమీ లేదన్నారు. ఆ మరుసటి రోజు పంచాయతీలో గ్రామ కార్యదర్శికి, మున్సిపాలిటీల్లో అధికారులకు అందిస్తే సరిపోతుందని అన్నారు. వివిధ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డులో చేర్పులు మార్పులు అంటూ ప్రజలెవరూ ఆందోళనతో మీసేవా కేంద్రాలకు వెళ్లొద్దని సూచించారు. ధ్రువపత్రాలు జత చేయాలంటూ సోషల్‌మీడియాలో జరుగుతున్న ప్రచారం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దు : కలెక్టర్

కూసుమంచి(నేలకొండపల్లి), డిసెంబర్ 28 : ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి దరఖాస్తును తీసుకోవాలని ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని కలెక్టర్ వీపీ గౌతం అన్నారు. నేలకొండపల్లి మండలం ఆరెగూడెంలో గురువారం ప్రజాపాలన గ్రామ సభ జరిగిన తీరును ఆయన సీపీ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఒకే రోజు దరఖాస్తులన్నీ ఇవ్వాలని లేదని వచ్చే నెల ఆరు వరకు దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు.

గ్రామసభలకు ఆటంకం కలిగించొద్దు : సీపీ

ప్రజల సమస్యలు పరిష్కారానికి గ్రామ సభలు ఏర్పాటు చేశారని, వాటిల్లో వారి వారి సొంత సమస్యలపై అర్జీలు తీసుకోవాలని సీపీ విష్ణు ఎస్ వారియర్ అన్నారు.గ్రామ సభలకు పోలీస్‌లు బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు పరిశీలించిన కలెక్టర్

ముదిగొండ, డిసెంబర్ 28 : అభయహస్తం పథకాల అమలుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురువారం మండలంలో ప్రారంభమైంది. అమ్మపేట, మల్లన్నపాలెం, ఖాణాపురం, పండ్రేగుపల్లి గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. బాణాపురం గ్రామంలో కలెక్టర్ వీపీ గౌతమ్ పర్యటించగా ఆయన వెంట సీపీ విష్ణు వారియర్ కూడా ఉన్నారు. కలెక్టర్ అధికారులు, దరఖాస్తుదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు రేషన్‌కార్డు నెంబర్ తప్పనిసరిగా ఉండాలనీ ఒక దరఖాస్తుకు ఒక నెంబర్ మాత్రమే ఉండాలనీ ఒకే నెంబర్ ఇద్దరు ఇస్తే ఆన్‌లైన్‌లో తీసుకోదని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ వై రామారావు, ఎంపీడీవో అశోక్, ఎంపీవో సూర్యనారాయణ, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, సర్పంచ్ మాలోజి ఉష, ఏవో రాధ, డీటీ రెహ్మాన్, ఆర్ఐలు వహీద, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల పరిశీలన..

కూసుమంచి మండలం జక్కేపల్లిలో దరఖాస్తులను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ గంటా శ్రీలత, ఎంపీపీ శ్రీనివాస్

తిరుమలాయపాలెం/ఖమ్మం రూరల్/కూసుమంచి, డిసెంబర్, 28 : మండలంలోని జోగులపాడు, తిమ్మక్కపేటలో ఎంపీపీ బోడ మంగీలాల్ ప్రజాపాలన దరఖాస్తులస్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి విజయనిర్మల గ్రామ సభల నిర్వహణను పర్యవేక్షించారు. రూరల్ మండలం బారుగూడెంలో గ్రామసభను నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ ఎం రాజేశ్వరీ ప్రారంభించి తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఏసీపీ బస్వారెడ్డితో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. కూసుమంచి మండలం జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, గన్యాతండా, గంగబండతండా ,లాల్‌సింగ్ తండా, సంధ్యాతండాల్లో జరిగిన గ్రామసభల్లో స్పెషల్ ఆఫీసర్, డీఎస్‌వో గంటా శ్రీలత పాల్గొన్నారు. అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు

మధిర/ఎర్రుపాలెం, డిసెంబర్28 : కోటి ఆశలతో ప్రజలు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని, అర్హులందరినీ గుర్తించి పథకాలు అందించాలని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. నక్కలగరుబులో సర్పంచ్ మునగ వెంకట్రావమ్మ అధ్యక్షతన గురువారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎర్రుపాలెం మండలం కండ్రిక, రామాపురం, భీమవరం హరిజనవాడ, లక్ష్మీపురం గ్రామాల్లో స్పెషల్‌ఆఫీసర్ వేణుమనోహర్, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, తహసీల్దార్ ఎం.ఉషాశారద దరఖాస్తులు స్వీకరించారు.

ప్రతిఒక్కరికీ ఆరు గ్యారెంటీలు అందించడమే లక్ష్యం

పెనుబల్లి : సూరయ్యబంజరతండాలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి/సత్తుపల్లి టౌన్/తల్లాడ/వేంసూరు, డిసెంబర్ 28 : ప్రభుత్వం చేపట్టే ఆరు పథకాలు అర్హులందరికీ అందుతాయి... ఎవరూ ఆందోళన చెందవద్దని, జాగ్రత్తగా దరఖాస్తులు పూర్తిచేసి ఇవ్వాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. గురువారం ఆమె నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొన్ని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నెల 6వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై ఎవరూ అపోహలు పడవద్దని అన్నారు. అధికారులను ప్రజల వద్దకు తీసుకురావడమే ప్రజాపాలన విధానమని, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి సారథ్యంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ఆరు గ్యారెంటీలు అందజేస్తామని అన్నారు. ఆయా మండలాల్లో అధికారులు ఆర్డీవో అశోక్‌చక్రవర్తి, స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు : ఆర్డీవో

కల్లూరు : కొర్లగూడెం గ్రామసభలో దరఖాస్తులు తీసుకుంటున్న ఆర్డీవో అశోకచక్రవర్తి

కల్లూరు/సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 28 : ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లు అర్హులందరికీ అందుతాయని ఆర్డీవో అశోకచక్రవర్తి అన్నారు. కొర్లగూడెం ప్రజాపాలన గ్రామసభలో అధికారులతో కలిసి గురువారం ఆయన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని, అర్హులను గుర్తించి పథకాలను అందజేస్తామన్నారు. మండలంలోని యాతాలకుంట గ్రామసభలో జడ్పీటీసీ కూసంపూడి రామారావు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

ముదిగొండ : దరఖాస్తులు పరిశీలిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ

దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగొద్దు : ఆర్డీవో గణేశ్

చింతకాని : తిర్లాపురంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో జీ గణేశ్

బోనకల్లు/చింతకాని, డిసెంబర్28 : సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మండల అధికారులను ఖమ్మం ఆర్డీవో గణేశ్, డీఆర్‌డీవో పీడీ విద్యాచందన ఆదేశించారు. గురువారం మండలంలోని రామాపురం, గోవిందాపురం-ఎల్, నారాయణపురం, లక్ష్మీపురం గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. చింతకాని మండలంలో నిర్వహించిన గ్రామసభల్లో మొత్తం 907దరఖాస్తులు అందాయని ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎన్ రమేశ్ తెలిపారు. గ్రామసభలను డీఆర్డీవో పీడీ విద్యాచందన, ఆర్డీవో గణేశ్, వైరా ఏసీపీ రహమాన్, సీఐ సాగర్ సందర్శించారు.

ప్రజల వద్దకే ప్రజాపాలన : ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా రూరల్, డిసెంబర్ 28: ప్రజల వద్దకే ప్రజాపాలన వస్తుందని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని కొష్టాల గ్రామ పంచాయతీలో ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దరఖాస్తులు దారులు ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫారాన్ని నింపి సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. వైరా పట్టణంలో ఒకటి, రెండు వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కమిషనర్ కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు. తొలుత ఆయా వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ అప్లికేషన్ ఫామ్‌లు ఇస్తామని తెలిపిన అధికారులు సభ వద్దకు వచ్చినా దరఖాస్తుదారులకు దరఖాస్తులు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. అంతేకాకుండా దరఖాస్తు ఫారంలో ఎలాంటి వ్యక్తిగత సమాచారం అడగకుండా ఆధార్‌కార్డు, రేషన్ కార్డు మాత్రమే ఇవ్వాలని చెప్పడంతో దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు.

నేడు నగరంలోని నాలుగు డివిజన్లలో ప్రజాపాలన సభలు

ఖమ్మం, డిసెంబర్ 28: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమం రెండో రోజైన శుక్రవారం నగరంలోని పలు డివిజన్లలో జరుగనున్నాయి. నగరంలోనీ 1, 3, 7, 8 డివిజన్ల పరిధిలో అధికారులు ప్రజాపాలన సభలను నిర్వహించి అభయహస్తం పథకాల దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించనున్నారు. 1వ డివిజన్ సభలు కైకొండాయిగూడెం డివిజన్ కార్యాలయం, ఎస్సీ స్టడీ సర్కిల్లో, 3వ డివిజన్ సభలు బల్లేపల్లి ప్రాథమిక పాఠశాల, జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల్లో, 7వ డివిజన్ సభలు టేకులపల్లి, డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ, మహిళా ప్రాంగణాల్లో, 8వ డివిజన్ సభలు బాలపేట ప్రాథమిక పాఠశాల, డబుల్ బెడ్ రూం ఇళ్లు, గోపాలపురం ప్రాథమిక పాఠశాలల్లో జరుగనున్నాయి.

తొలిరోజు 10 డివిజన్లలో..

ఖమ్మం, డిసెంబర్ 28: ఆరు గ్యారెంటీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన సభలు ఖమ్మం నగరంలో గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు 5, 6, 9, 10, 11, 13, 17, 19, 24 డివిజన్లలో అధికారులు సభలను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొదటి రోజు ఈ పది డివిజన్ల నుంచి 109 కౌంటర్ల ద్వారా 6,682 దరఖాస్తులు అందాయి.

ప్రకటన

ఇందుమూలముగా నాకాయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించకొని **నిఖత్** (D/o : **మహమ్మద్ షంషద్ హుస్సేన్**), W/o : **మహమ్మద్ జియాఉద్దీన్**, **వయస్సు** : 47 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 8-9-63, బిల్లా లోపల (BAGH), ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్లీలు, కైయములు, తనఖాలు అడ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం అర్బన్ మండలము, ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో బిల్లా (బాగ్) నందు గల R.C.C. Roof Ground & First Floor Building భాళీ స్థలయుక్తముగా మున్సిపల్ ఇ.నెం. 8-9-64/65 మిం.లే. గల మొత్తం విస్తీర్ణము : 88-66 చ॥గ॥ = 74-13 చ॥మీ॥, నిర్మాణ వైశాల్యము R.C.C.Roof Ground Floor : 573.00 Sq.Feet (Including Toilets), R.C.C. Roof First Floor : 576.66 Sq.Feets (Including Toilets)గల స్థిరాస్తి నందు విద్యుత్ ఫిట్టింగ్స్ మరియు ఫిక్చర్స్ యుక్తముగా డాక్యుమెంట్ నెం. **4048/2020** గల స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర** : నా సోదరుడు మహమ్మద్ షర్‌వుద్దీన్ గారి ఇల్లు మున్సిపల్ ఇ.నెం. 8-9-64 మిం.లే. ఆస్తి, **ఉత్తరం** : మున్సిపల్ రోడ్డు, **దక్షిణం** : నా సోదరుడు మహమ్మద్ ఫైజుద్దీన్ గారి ఇల్లు. ఇ.నెం. 8-9-62 పార్ట్ గల ఆస్తి.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

'పాలెం' ప్రజలు అయోమయం

అస్తవ్యస్తంగా 'ఆరు గ్యారెంటీ'ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై అవగాహన కల్పించడంలో ప్రభుత్వం విఫలం
గ్రామసభల్లో సరైన సౌకర్యాలు కల్పించాలి: అధికారులు

రఘునాథపాలెం, డిసెంబర్ 27: ప్రజాపాలన పేరుతో అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రారంభించింది. సరైన సన్నద్ధత లేకుండా కేవలం ఆర్భాటంగా ఈ ప్రక్రియను చేపట్టడంతో రఘునాథపాలెం మండలంలో గ్రామసభలకు వచ్చిన ప్రజలంతా అయోమయానికి గురై గందరగోళపడ్డారు. దరఖాస్తు చేసుకోవడంపై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా సక్సెస్ కాలేకపోయింది. అంతేకాదు.. తెలిసీ తెలియని సమాచారంతో అధికారులూ దరఖాస్తుల స్వీకరణతో గ్రామసభలను నిర్వహించడం గమనార్హం. ఏదైనా సందేహంతో అధికారుల నుంచి సమాధానం కోసం ప్రయత్నిస్తే వారు కూడా ప్రజలకు సరైన మార్గం చెప్పలేక పోయారు. ఇక సభలు జరిగిన గ్రామ పంచాయతీల్లో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన గ్రామస్తులకు సౌకర్యాలు కల్పించడంలోనూ అధికారులు విఫలమయ్యారు. కనీసం మంచినీటి వసతి కూడా లేకపోయింది. దరఖాస్తులను స్వీకరించేందుకు కౌంటర్ల వద్ద జనమంతా గుమికూడడం, తోపులాట జరగడం వంటి దృశ్యాలు కనిపించాయి. పలువురు అధికారులు గ్రామసభ సమయం పూర్తికాకుండా వెనుతిరిగారు. తొలిరోజైన గురువారం మండలంలోని బావోజీతండా, పరికలబోడుతండా, చెరువుకొమ్ముతండా, బద్యాతండా, కేవీ బంజర, మంగ్యాతండా గ్రామాల్లో అధికారులు గ్రామసభలను నిర్వహించారు.

చెరువుకొమ్ముతండాలో దరఖాస్తులను స్వీకరిస్తున్న సిబ్బంది

ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిని కేటాయించండి

కొణిజర్ల, డిసెంబర్ 28: తమ పాఠశాలకు కొంతకాలంగా ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు లేడని, తక్షణమే ఇంగ్లిష్ టీచర్ పోస్టు భర్తీ చేయాలని గుబ్బగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎంఈవో శ్యాంసన్ పెద్దమునగాల నుంచి రిలీవ్ అయిన ఉపాధ్యాయురాలిని గుబ్బగుర్తి ఉన్నత పాఠశాలకు కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసన విరమించారు.

మహిళలకు చీరెలు పంపిణీ

వైరారూరల్, డిసెంబర్ 28: మండలంలోని కేజీ సిరిపురం గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు మట్టూరి కిరణ్‌కుమార్, ప్రియ దంపతులు స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా వారి తండ్రి మట్టూరి నర్సింహారావు జ్ఞాపకార్థం గ్రామంలోని మహిళలకు చీరెలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టూరి కృష్ణారావు, మాజీ సర్పంచ్ పరుచూరి రామారావు, కొత్తా వెంకటేశ్వరరావు, కారుకొండ బోస్, అయినాల కనకరత్నం, నారపోగు అయోధ్య, పుచ్చకాయల బాబు, వాకదాని వీరభద్రం, తడికమళ్ల రామారావు, కృష్ణార్జున్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గోబ్రియనాయక్ మృతికి దయాకర్‌రెడ్డి సంతాపం

ఖమ్మం రూరల్, డిసెంబర్ 28: కస్నాతండాకు చెందిన తెలంగాణ గిరిజన సమఖ్య రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర రాంమూర్తి తండ్రి గోబ్రియానాయక్ అనారోగ్యకారణాలతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి కస్నాతండాకు వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకుడు కళ్లెం వెంకట రెడ్డి తదితరలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

వేంసూరు, డిసెంబర్ 28 : దుద్దేపూడి గ్రామానికి చెందిన మట్ట ఆదిశేషు గురువారం ఆకస్మికంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదిశేషు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు పగుట్ల వెంకటేశ్వరరావు, మోరంపూడి ముత్తయ్య, శ్రీధర్, మోహన్‌రావు, రామకృష్ణ, మట్టా రవి, మందపాటి మహేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కూరపాటి నాని ఉన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

సత్తుపల్లి, డిసెంబర్ 28 : పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు.

జిల్లాకు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

ఖమ్మం ఎడ్యుకేషన్,డిసెంబర్ 28: జిల్లాలో యూనివర్సిటీ సాధన కోసం దశాబ్దాల కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి మొదలుకొని స్వరాష్ట్రం వరకు ఖమ్మం కేంద్రంగా జనరల్ యూనివర్సిటిని, ఏర్పాటు చేయాలని విద్యార్థి యువజన సంఘాలవారు అనేక ఉద్యమాలు చేశారని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్ అన్నారు. గురువారం నగరంలోని పీజీ కళాశాల ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పోస్టు కార్డుల ద్వారా నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో గోపి, వినయ్, అనూష, అఖిల, సురేశ్, శ్రీకాంత్, ప్రియా, పృథ్వీ, స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

తోటకూరి అంజమ్మకు జాతీయ పురస్కారం

ఖమ్మం రూరల్, డిసెంబర్ 28: మండలంలోని ఏదులాపురం సూర్యానగర్ కాలనీకి చెందిన తోటకూరి అంజమ్మకు జాతీయ పురస్కారం లభించింది. గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాజన్ గానసభలో జరిగిన ఓ కార్యక్రమంలో సినీనటుడు, నిర్మాత వీ గౌతంరాజు, డైరక్టర్ సీనీ నటుడు టైటాస్, ఇందిరా చేతుల మీదుగా ఆమె పురస్కారం స్వీకరించారు. ప్రస్తుతం అంజమ్మ మానవ హక్కుల పరిరక్షణ ప్రజాసమితి జిల్లా అధ్యక్షురాలిగా సేవలు అందిస్తున్నారు.

రాజసాయిమందిరంలో అన్నదానం

పెనుబల్లి, డిసెంబర్ 28 : వీ.ఎం.బంజరలో వేంచేసి ఉన్న శ్రీరాజసాయిమందిరంలో దాతల వితరణతో గురువారం అన్నదానం నిర్వహించారు. ప్రతి గురువారం అన్నదానం చేయదల్చిన వారు తొలుత ఆలయ కమిటీకు తెలియజేయాలని కమిటీ చైర్మన్ జెన్నారెడ్డి విజయనరసింహారెడ్డి తెలిపారు.

గాదెకు మంత్రి తుమ్మల పరామర్శ

సత్తుపల్లి, డిసెంబర్ 28 : సీనియర్ నాయకుడు గాదె సత్యాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్‌లో గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. గాదె సత్యం కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న తుమ్మల ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.

సిద్ధారంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

మాజీ ఎమ్మెల్యే సండ్రకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 28 : సిద్ధారంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు మోరంపూడి ప్రభాకర్‌రావు సౌజన్యంతో నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం భక్తులతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధు విజయలక్ష్మి, నాయకులు మోరంపూడి ప్రసాద్, జానకిరామ్, రమేశ్, వినుకొండ వెంకటేశ్వరరావు, ఆలయకమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

కనకయ్యకు నివాళి

కొణిజర్ల, డిసెంబర్ 28: మండలంలోని లింగగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కాంపెల్లి కనకయ్య గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కనకయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్దమునగాల మాజీ సర్పంచ్ దాడే పుల్లయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట వైరా నియోజకవర్గ ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ నర్సింహారావు

కొణిజర్ల, డిసెంబర్ 28: మండలంలోని అమ్మపాలెం విజయ ఇంజినీరింగ్ కళాశాలలో 'సైబర్‌క్రైం ఇన్ ఫర్మేషన్ సెక్యూరిటీ' అనే అంశంపై గురువారం ఖమ్మం సైబర్ క్రైం బ్రాంచ్ సీఐ ఏ నర్సింహారావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించినప్పటికీ సైబర్‌క్రైం జరుగుతూనే ఉన్నదని, దీనికి యువతే ప్రధాన కారణమన్నారు. ప్రభుత్వం తయారు చేసిన కవచ్-2 అనే యాప్‌ను ప్రతిఒక్కరూ తమ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా ఇతర యాప్‌లు సరైనవి కావా అనే దాన్ని నిర్ధారించుకోవచ్చన్నారు. సైబర్ క్రైంకు మోసపోయామని తెలిస్తే డయల్